# ఎర్రుపాలెం తహశిల్దార్ కార్యలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో నిరసన కార్యక్రమం

**- ప్రజావాణిలో తాసిల్దార్ కి వినతిపత్రం,**
**-సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్..**



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 09, –తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నేటికీ రైతులందరికీ రైతు రుణమాఫీ చేయలేదని షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని తెలిపి అనంతరం రైతులతో కలిసి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో తాసిల్దార్ మన్నే ఉషాశారద కు వినతి పత్రం అందించారు. మండల కేంద్ర ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దివ్వెల వీరయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని అయ్యావారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 10 గ్రామపంచాయతీలు పరిధిలోగల 12 గ్రామాలకు విస్తరించి ఉందని తెలిపారు. సొసైటీలో 1056 మంది రైతులకు గాను ఐదుకోట్ల 75 లక్షల 95 వేల 362 రూపాయల రైతులు రుణం పొంది ఉన్నారని మొదటి విడత లో రుణం పొంది ఉన్న రైతులకు 99 లక్షల 50వేల 739 రూపాయలు అసలు తోపాటు వడ్డీ ఐదు లక్షల 03వేల 793 రూపాయలు వడ్డీ కాగా రైతులకు ఖాతాలలో వడ్డీ మాత్రమే జమ చేశారని తెలిపారు. రెండవ మూడవ విడతలలో సొసైటీ పరిధిలో గల 1056 మంది రైతులకు గాను 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ పొందాలని తెలిపారు.పూర్తిగా రైతులందరికీ రుణమాఫీ కాలేదని అధికారులను ప్రశ్నిస్తే సాంకేతిక లోపం వలన రైతులకు వడ్డీ మాత్రమే జమ అయిందని తెలిపారని అన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా లోపాలను సరిచేసి రైతులందరికీ రుణమాఫీ అందేలాగా చూస్తానని చెప్పిన మంత్రి నేటికీ రుణ మాఫీ పొందని రైతులకు న్యాయం చేయలేదని విమర్శించారు. సొసైటీ పరిధిలో రుణం పొందని రైతులకు రుణమాఫీ వెంటనే అందేలాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో రుణమాఫీ అందని రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య, నూతక్కి అప్పారావు, కోటి సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో 'సోనియాగాంధీ' జన్మదిన వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఏఐసిసి అగ్రనేత తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లాల అఖిల్ తో పాటు పలువురు నేతలను పార్టీ కార్యాయంలో ఘనంగా సన్మానించారు.
అనంతరం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదినవేడుకలో మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 9
మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామంలోనిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినవేడుకలలో మహబూబాబాద్ వ్యవసాయమార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ..సందర్భంగా చైర్మన్ సుధాకర్ నాయక్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ..
తెలంగాణ రాష్ట్రం ప్రసాదించిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పార్టీనాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి, జాటోతు సుజాత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయా గూడెం శివారులో నిషేధిత 80 కేజీల గంజాయిని పట్టుకున్న మరిపెడ,సీరోల్ పోలీస్‌లు.



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 9
మహబూబబాద్ జిల్లా మరిపెడ మండలం సీరోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ.20లక్షలు విలువచేసే 80కిలోల ఎండు గంజాయి, రవాణాకు వినియోగిస్తున్న టాటా మ్యాజిక్ ఆటో.ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరిసీతరామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం కు చెందిన కోర్ర నర్సింగ్, వంతల మోహన్ బాబు, వంతల సాదు అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని..వాహనం సీజ్ చేసిన పోలీస్ లు.. ఆంధ్రప్రదేశ్ లోని సీలేరు లో కొనుగోలు చేసి తెలంగాణా రాజధాని హైదరాబాద్ కు తరలించే క్రమంలో పురుషోత్తమాయగూడెం శివారులో అదుపులోకి తీసుకున్నారు. మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వివరాలను వెల్లడించిన తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్..


# పని భారం తగ్గించండి



జనసముద్రం న్యూస్, భీమారం:
గ్రామపంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలని కోరుతూ భీమారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భీమారం ఎంపీడీవో మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనిలో గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయడం ద్వారా ఇటు గ్రామాల్లోని సమస్యలు ఇటు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమన్వయంచేసుకుంటూ ముందుకు వెళ్లడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కాబట్టి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి వేముల శ్రీనివాస్ బండి రాజశేఖర్ సృజన వసుంధర రాణి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టు ని సరి చెయ్యండి

**- ప్రజావాణిలో డిసి కి వినతి పత్రం సమర్పించిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు...**
**- చనిపోయిన వారికి ఓట్లు.. బ్రతికున్న వారి ఓట్లు గల్లంతు...**
**- మల్కాజిగిరిలో 25 ఏళ్లు దాటిన ఎంతో మంది యువతీ యువకులకు ఇంకా ఓటు హక్కు లేదు -కుమ్మరి రాజు**



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 09:
మల్కాజిగిరి నియోజకవర్గం కి చెందిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, సోమవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టు ని సరి చేయండి అంటూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి రాజు, డిసి గోధుమల రాజుకిప్రతిఎలక్షన్స్‌లోతప్పులతడకగాప్రవేశపెడుతున్న ఓటర్ లిస్ట్ బాగోతం వివరించడం జరిగింది. జిహెచ్ఎంసి ఎలక్షన్స్ నుండి మొదలుకొని, ఎమ్మెల్యే సాధారణ ఎలక్షన్స్ , ఎంపీ ఎలక్షన్స్ లో ప్రతిసారి ఒకే రకమైన ఓటర్ లిస్టు ని ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెట్టడాన్ని కుమ్మరి రాజు తప్పు పట్టారు. మల్కాజిగిరిలో స్థానికంగా నివసిస్తున్న ఎంతోమంది ఓట్లు గల్లంతయాయని, మరికొంతమందికి అల్వాల్ ఇతర ప్రాంతాల్లో ఓట్లు కేటాయించడం, అదేవిధంగా ఐదు, పది సంవత్సరాల కిందట చనిపోయిన వ్యక్తులకు పదేపదే ఓటర్ లిస్టులో ఓట్లు రావడం చూస్తుంటే ప్రతి ఏటా జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్షన్ కమిషన్ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే అంతా ఉత్తదేనా అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో 25 సంవత్సరాల వయసు దాటిన ఎంతోమంది యువతి యువకులు ఇంకా ఓటు నమోదు చేసుకోలేదని, అలాంటి వారికి అవగాహన కల్పించి ఓటు నమోదు చేసుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భవాని సాహిత్య వేదిక అవార్డు అందుకున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్



కరీంనగర్(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ పట్టణ కాశ్మీర్ గడ్డలో ఉన్న ఐఎంఐ హాల్లో భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ ఆధ్వర్యంలో నూరవ పుస్తక ఆవిష్కరణ సభ కార్యక్రమం నిర్వహించిన అనంతరం కవులు కళాకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవలు చేసిన వారిని గుర్తించి ఆహ్వానించి ప్రముఖ కవి నటుడు ఆంధ్ర ప్రదేశ్ నంది అవార్డు పురస్కర గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు అధ్యక్షతన కవి సినిమా గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదగా కరీంనగర్ పట్టణముకు చెందిన సామాజిక సేవకులు కవి రచయిత యూట్యూబ్ నటుడు దర్శకుడు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ పటేల్ ను భవాని సాహిత అవార్డు పురస్కారం అందించి సన్మానించి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ రచయిత కవి వ్యాఖ్యాత స్తంభం కాడి గంగాధర్ పటేల్ బొమ్మ కంటి కిషన్ తదితరుల సమక్షంలో శాలువతో సన్మానించి జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ మాట్లాడుతూ..
పసులరవికుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు.
ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ..
ఈ సన్మానం సత్కారం నాకు మరింత బాధ్యత పెంచింది సామాజిక సేవ చేయడం కూడా అదృష్టంగా నేను భావిస్తూ ఏదిక్కులేని అనాధలకు వృద్ధాశ్రమలలో వృద్ధులకు, ఇతర అనాధలకు సేవ చేయడంలోనే నాకు తృప్తి ఉంటుంది అని అన్నారు.

# వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న ఎస్.హర్షవర్ధన్ అభినందించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి




కరీంనగర్(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ జిల్లాస్థాయి వ్యాస రచన పోటీల్లో భాగంగా పోలీసు కమిషనరేట్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో భగవతి హై స్కూల్, భగత్ నగర్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి ఎస్.హర్షవర్ధన్ మొదటి బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ గారు విద్యార్థి ఎస్.హర్షవర్ధన్ కు బహుమతి ప్రధానం చేసి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థాయిలో విద్యార్థి పేరు తెచ్చుకోవాలని కోరారు. భగవతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది.

# టియస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ విడుదల





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 09, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరవ విద్యా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక యుటిఎఫ్ భవన్, ప్రాంతీయ కార్యాలయం, మధిర నందు విద్యా మహాసభల పోస్టర్లను జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు ఈ వీరయ్య లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో సత్తుపల్లి నందు జిల్లా ఆరవ విద్యా మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు మట్టా. రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి.మహేష్, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ. రవి, ఉపాధ్యక్షులు దుర్గాభవానితదితరులుహాజరవుతారనితెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి–ఉపాధ్యాయులకర్తవ్యాలు అనే అంశంపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి ప్రసంగిస్తారని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు–ఉద్యమాలు అనే అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి ప్రసంగిస్తారని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను,సెమినార్ లను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారి బి చెన్నయ్య , మండల కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి, షేక్ లాల్ అహ్మద్, దనిశెట్టి భాస్కరరావు, వూట్ల కొండలరావు, మల్ల రాజు, కే రమేష్, లంక నాగేశ్వరరావు, నిమ్మగడ్డ గోపీచంద్, సీనియర్ నాయకులు వై చిన్ని, మహమ్మద్ రఫీ, యస్.కృష్ణాంజనేయులు, కే వెంకటేశ్వర్లు ఉన్నారు.